విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, ఏప్రిల్ 2025

రైల్వే పనులకు చెరువుల మట్టిని వాడటం దుర్మార్గం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లి వద్ద జరుగుతున్న రైల్వే డబుల్ లైన్ పనులకు గోపవరం గ్రామ బైరవాని చెరువు నుండి, నంద్యాల మండలం అయ్యాలూరు చెరువు నుండి లక్ష క్యూసెక్కుల మట్టిని రైల్వే పనులకు వాడడం దుర్మార్గమని, చెరువులను నమ్ముకున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారుతుందని, వెంటనే రైల్వే కాంట్రాక్టర్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్.సామేలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహానంది మండలం గాజులపల్లి గ్రామం వద్ద జరుగుతున్న డబుల్ ట్రాక్ రైల్వే పనులకు గోపవరం గ్రామంలోని భైరవాని చెరువు నుండి 55 వేల టిప్పర్ల మట్టిని, అయ్యాలూరు గ్రామ చెరువు నుండి 25 వేల టిప్పర్ల మట్టిని వాడుకునేందుకు దొడ్డి దారిన రైల్వే కాంట్రాక్టర్ అనుమతి తెచ్చుకుని చెరువుల నుండి మట్టిని ఉపయోగించు కోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, మట్టిని కాంట్రాక్టర్ వాడుకోవడం వల్ల చెరువు ఉపయోగం లేకుండా పోతుందన్నారు. రైల్వే పనులకు కాంట్రాక్టర్ సారవంతమైన మట్టిని వాడుకోవాలని రాజకీయ అండదండలతో 1 క్యూబిక్ మట్టికి 1 రూపాయి లాగా ప్రభుత్వంతో అనుమతి తెచ్చుకొని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చెరువులను నిర్వీర్యం చేసే పనిలో భాగంగా చెరువు నుండి మట్టిని తోలుకోవడం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు రైల్వే కాంట్రాక్టర్ చేసే అవినీతికి అడ్డుకట్ట వేసి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు.

ప్రజల సంపూర్ణ సహకారంతోనే సాధ్యం : మంత్రి బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రజల సంపూర్ణ సహకారంతో స్వచ్ఛ్ ఆంధ్ర వంటి సామాజిక కార్యక్రమం విజయవంతం చేయగలమని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ నందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమని మండల స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హాజరై ఈ వేస్ట్‌ను సేకరించ డంతో పాటు, స్వయంగా తొలగించి ప్రజల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే బనగానపల్లెను 90 శాతం ప్లాస్టిక్ రహితం, పరిశుభ్రంగా తయారు చేశామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు అందరు స్వచ్ఛంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు, ఏఈలు వెంకటరమణ, సాయి కృష్ణ, బాలచంద్రుడు, సుబ్బారెడ్డి, గజప్ప, శ్రీనివాసులు, ఈవో సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లెలో మంత్రి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. పట్టణంలో నిర్మాణం ఉన్న పలు సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బనగానపల్లెలో నాలుగు రోడ్ల కూడళ్లను ట్రాఫిక్ సమస్య లేకుండా విస్తరించేందుకు స్వాగత ద్వారాలు నిర్మించేందుకు ప్రభుత్వ ఆర్కిటెక్చర్ లతో చర్చించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు, ఏఈ వెంకట రమణ, మురళీమోహన్ రెడ్డి, రామలింగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ప్యాపిలి: పట్టణంలో బస్టాండ్ ఆవరణంలో శనివారం గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ తరుపున నంద్యాల జిల్లా ఇంచార్జ్ తిరుపాల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధులు నిచ్చానమెట్ల రాము, నూకల రవి వారు చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. తమ సంస్థ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. అంతేకాకుండా వేసవిని దృష్టిలో పెట్టుకొని చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు నంద్యాల వాస్తవ్యులు పాయ కట్టు లక్ష్మీ నారాయణ స్వామి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేల చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి సమక్షంలో అర్చకులకు అందచేశారు.

ప్రధాన రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలం మీదుగా వెళుతున్న అనంత పూరం, గుంటూరు 544 డి జాతీయ రహదారి మరమ్మతు పనులు శరవేగంగా సాగుతున్నాయి. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం సరిహద్దు గ్రామమైన అంకిరెడ్డిపల్లి బార్డర్ నుండి బనగానపల్లె వరకు 50 కిలోమీటర్ల మేర ప్యాచీ పనులు అధికారులు చేపట్టారు. పలు చోట్ల జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని గుంతలమయం కావడంతో పాటు గ్రామాల మీదుగా వేసిన సిసి రోడ్లు కూడా ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. దీంతో అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టడంతో ఆయా గ్రామాల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుంతలను పూడ్చి తారురోడ్డు వేస్తున్నారు. కనకాద్రి పల్లి, అంకిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ ఎదురుగా,కొలిమిగుండ్ల సాయిబాబా గుడికి ఎదురుగా జాతీయ రహదారి సిసి రోడ్లు ధ్వంసమై పగుళ్లు ఏర్పడి తారు రోడ్డు వేసి సాఫీగా తీర్చిదిద్దారు. దీంతో వాహనదారుల ఇక్కట్లు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల కష్టాలు తీరాయి. రహదారులు గుంతలు ఏర్పడితే అంతే వేగంగా ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి మర మ్మతులు చేపట్టినడంతో మండల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతోనే ఆర్ అండ్ బి అధికారులు వేగంగా స్పందించి మరమ్మతుపనులు చేపడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. జాతీయ రహదారి మరమతు పనులు చేపట్టి రవాణా సాఫీగా జరిగేలా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆటో బోల్తా.. మహిళ మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె మండలంలోని కటికవాణి కుంట ఘాటులోఆటో బోల్తాపడిన సంఘటనలో మహిళ మృతి చెందగా, 8 మందికి గాయాలయ్యాయి. రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామానికి చెందిన 9 మంది ఆటోలో బేతంచర్ల మండలం శ్రీ ఘన మద్దిలేటి స్వామి క్షేత్రానికి వెళ్లి స్వామిని దర్శించు కుని తిరుగు ప్రయాణంలో కటివానికుంట ఘాట్ రోడ్డులో ఆటో ప్రయా ణిస్తుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడింది. సీఐ ప్రవీణ్ కుమార్ బాధితులను 108 వాహనంలో బనగానపల్లె ఆసు పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. రుద్రవరం మండలం చిన్న కమ్మలూరు గ్రామా నికి చెందిన ఈశ్వరమ్మ (45) మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయా లు కాగా వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐదు మంది బనగానపల్లె ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

గడ్డివామి దగ్ధం

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధి లోని నక్కలదిన్నె గ్రామంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన పల్లె చిన్న లింగారెడ్డి అనే రైతు పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి గ్రామ సమీపంలో నిల్వ ఉంచారన్నారు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి గడ్డివామి పూర్తిగా దగ్ధమైంద న్నారు. ఈ ప్రమాదంలో రైతుకు దాదాపు రూ లక్ష రూపాయల విలువచేసే పశుగ్రాసము పూర్తిగా దగ్ధమైందన్నారు. అధికారులు స్పందించి పశుగ్రాసం కొనుగోలు చేసుకోవడానికి రైతుకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు శనివారం తెలిపారు. గ్రామంలోని పెద్దమ్మ గుడి వెనక గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడి చేశామన్నారు. వారిని అదుపులోకి తీసుకొని రూ.6110లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యర్థాలతో సంపద సృష్టించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కొత్తపల్లి: వ్యర్థా పదార్థాలతో సంపద సృష్టించడమే లక్ష్యమని డి పట్టాలను అమ్మకాలు కొ?నుగోలు నిషేధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శనివారం కొత్తపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండలంలోని కొలను భారతి క్షేత్రం, సంగమేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయాలలో పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏర్పాటుచేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి అధికారి బాధ్యతగా పాల్గొని శుభ్రత లేని ప్రదేశాలను, గ్రామాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిదీ అన్నారు. సమాజంలో ఉన్న ప్రజలు వాడిన వస్తువులన్నీ పార వేయకుండా ఆ వస్తువుల ద్వారా సంపద సృష్టించే విధంగా ప్రభుత్వం కొత్త ఆలోచన విధానం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందు చూపుతోనే కొత్త ఆలోచన విధానం తో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి వాడుకలోకి తెచ్చేందుకు జిల్లాలో17 ఆర్ ఆర్ ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజల వద్ద ఉన్న ప్రతి వ్యర్థాన్ని ఆ సెంటర్లకు తీసుకెళ్తే డబ్బులు చెల్లిస్తారన్నారు. ప్రజలందరూ గమనించి వాడిన వస్తువులను పారవేయకుండా ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లకు తీసుకువెళ్లాలి అన్నారు. ముఖ్యంగా కొత్తపల్లి మండలంలో రోడ్డుకి ఇరువైపులా చెత్త, వ్యర్థాలు విపరీతంగా ఉన్నాయి అన్నారు. రాబోవు రోజుల్లో పునరావృతం కాకుండా చూడాలి అని అధికారులకు ఆదేశించారు.

డి పట్టాల అమ్మకాలు, కొనుగోలు నిషేధం - జిల్లా కలెక్టర్: డీ పట్టాల అమ్మకాలు కొనుగోలు నిషేధం చేసినట్లు జిల్లాలో ఉన్న భూ సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో ప్రజలు రైతుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు నెలకొన్నాయి అని తెలిపారు. కొత్తపల్లి మండలంలో కృష్ణా నది వెంట ఉన్న సిద్దేశ్వరం భూముల విషయంపై స్థానికేతరులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయికి వచ్చి ఇరువర్గాలతో చర్చించాకే నీటి ముంపు భూముల సమస్య పరిష్కారం చేస్తానన్నారు. శివపురం చెంచుగూడెం లోని చెంచు గిరిజనులకు ప్రభుత్వం నుంచి మంజూరైన గృహాలు సొంతంగా నిర్మించుకొనేందుకు ముందుకు రావాలి అన్నారు. రెవెన్యూ అధికారులు రైతులు ప్రజల నుంచి సమస్యలపై వస్తున్న ప్రతి వినతి పత్రాన్ని పరిష్కారం చేసేందుకు ముందుకు రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చింతామణి తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో మేరీ డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న ఎంపీపీ కుసుమలత జడ్పిటిసి సుధాకర్ రెడ్డి సర్పంచ్ లక్ష్మీదేవి ఏపీవో విమలమ్మ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ వైద్యాధికారులు దీప నాగవేణి పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అత్యుత్తమ పర్సెంటైల్ సాధించిన రావూస్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యధిక సీట్లు సాధించి అత్యుత్తమ పర్సెంటైల్ సాధించిన రావూస్ విద్యార్థులను కళాశాల చైర్మెన్ ఎఎంపీ అప్పారావు, డైరెక్టర్ మోని చంద్రలు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ మాట్లాడుతూ బి.పూర్ణేష్ రావు 98.0597, కె. సుబ్బసాయి సహస్ర 97.7576, జి.శ్రావ్య 97.7452, అత్యధికంగా 85 పర్సెంటైల్ పైగా పది మంది విద్యార్థులు సాధించడం జరిగిందని తెలియజేశారు. జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు 15 మంది విద్యార్థులకు పైగా అర్హత సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, జెఇఇ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థునులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం : రేంజ్ ఆఫీసర్

విశాలాంధ్ర - రుద్రవరం: జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రుద్రవరం అటవీ రేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భక్తుల సమన్వయంతో ఎగువ అహోబిలం, భార్గవ నరసింహ స్వామి ఆలయం పరిసర ప్రాంతాలలోను భావనసి వంక వద్ద స్వచ్ఛ ఆంధ్ర బి స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ శుభ్రం చేయడం జరిగినది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని, పర్యావరణాన్ని కాపాడవలెనని, వన్యప్రాణులను రక్షించుకోవాలని ,జీవ వైవిధ్యంను పెంపొందించాలని దేవాలయానికి వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి మూర్తుజావలి, రేంజ్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసుల రెడ్డి, మక్తార్ బాష, ఆర్ఇ రాణెమ్మ, టి.రామకృష్ణ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ బి.నగేష్, ఉషీనయ్య, మదన్ గోపాల్ పాల్గొన్నారు.

నేల రాలిన మామిడికాయలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలో శుక్రవారం రాత్రి గాలి వాన బీభత్సవం సృష్టించింది. బలంగా వీచిన ఈదురు గాలులు వర్షంతో తరిగోపుల గ్రామానికి చెందిన కురువ మంగన్న రైతు కౌలుకు తీసుకున్న నాలుగు ఎక రాల పొలంలో 150 మామిడి మొక్కలు నాటాడు. శుక్రవారం రాత్రి భారీగా వీచిన గాలివానకు మామిడికాయలు,మామిడి చెట్లు సైతం విరిగిపడ్డాయని రైతు మంగన్న తెలిపాడు. కొద్ది రోజులు ఉంటే కాయలు చేతికొచ్చేవన్నీ కింద రాలిన కాయలను చూసి రైతు భావోద్వేగానికి గురయ్యాడు. దాదాపు లక్ష యాభై వేల రూపాయల నష్టం వాటిల్లినట్టు రైతు మంగన్న ఆవేదన వ్యక్తం చేశారు.

పంట నష నష్టం పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని పెద్దవంగలి,చిన్నవంగలి గ్రామాలలో ఈదురు గాలులకు బొప్పాయి చెట్లు విరిగి పడ్డాయి. విరిగిపడ్డ బొప్పాయి చెట్లను ఉద్యాన శాఖాధికారి శ్రీదర్ శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అంచనా ప్రకారం పెద్దవంగలిలో 20 ఎకరాలు, చిన్నవంగలిలో 50 ఎకరాలు దాకా పంట నష్టం సంబవించిదన్నారు. రైతులు సాగు చేసిన బొప్పాయి పంటలను పరిశీలించి 33శాతం మించి నష్టపోయి ఉంటే తుది నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

ఆశా వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - డోన్ : ఆశా వర్కర్ శోభ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేసియో చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యో గం ఇవ్వాలి ఏఐటీయుసి నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలో పనిచేస్తున్న శోభ అనే ఆశ వర్కర్ బిపి డౌన్ అయ్యి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణిం చిందని, ఆశ వర్కర్స్ పని ఒత్తిడి వలన ప్రభుత్వం అనేక యాప్స్ ద్వారా, ఫీల్డ్‌లో ప్రజల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అత్యవసర సర్వీసులన్నీ అందిస్తూ ఆశ వర్కర్ శోభ మరణించిందన్నారు. శోభ వర్కర్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటీయుసి డోన్ నియోజకవర్గ కార్యదర్శి జి.అబ్బాస్,ఆశా వర్కర్ సీనియర్ లీడర్స్ వెంకటేశ్వరమ్మ, ఉమా, హుస్సేన్, బి చంద్రకళ యూనియన్ నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుంకయ్య మాట్లాడుతూ మరో ప్రక్క కుటుంబ సమస్యలతో చాలీచాలని జీతంతో కుటుంబాలు గడవక అష్ట కష్టాలు పడుతూ విధులు నిర్వహిస్తున్నారన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధే తమ ధ్యేయమని పూర్వపు విద్యార్థులు తెలిపారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరులో పూర్వ విద్యా ర్థుల సమావేశం సంఘం ప్రెసిడెంట్ శ్రీరామ కృష్ణ థియేటర్ యజ మాని రామిరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునిత అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సునీత మాట్లాడుతూ పూర్వ విద్యార్థులతోనే ఏ కళాశాలైన అభివృద్ధి చెందుతుందన్నారు.నవనంది స్కూలు కరస్పాండెంట్ శ్రీధర్ ప్లే గ్రౌండ్ అభివృద్ధిలో తనకున్న ఎంటీయు ద్వారా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వపు విద్యార్థులు మాజీ సింగిల్ విండో చైర్మన్ హరి సర్వోత్తమ రెడ్డి, మిడుతూరు చిట్టిబాబు, కుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు.

రేపు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశా లలో ఆరవ తరగతి ప్రవేశానికి సోమవారం నాడు పరీక్ష నిర్వ హిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి ప్రవేశానికి 100 సీట్లు ఉండగా 119 మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు ఆన్లైన్ చేసుకున్నవారు ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రా నికి చేరుకోవాలన్నారు 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

ఎంపీ శబరికి ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి గుర్తుకు రాదా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి ఎంపీ అయిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం అహోబిలం వచ్చి నట్లు తాలూకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ శబరి కి పది నెలల తర్వాత ఆళ్లగడ్డ గుర్తుకు వచ్చిందని అహోబిల క్షేత్ర దర్శనానికి వచ్చిన ఆమె ఆళ్లగడ్డ, అహోబిలం అభివృద్ధికి ఏమి నిధులు ఇస్తారో మాట్లాడకపోవడం విచారకరం అన్నారు. ఎంపిగా గెలిచిన తర్వాత ఆళ్లగడ్డను ఏమైనా అభివృద్ధి చేశారా అంటూ ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్న ఆమె అహోబిలంలో జరుగుతున్న అరాచకాల గురించి మాట్లాడకపోవడం బాధాకరం అన్నారు. ఆమెకు చిత్తశుద్ధి ఉంటే ఆళ్లగడ్డలో ఏమి జరుగుతుందో తెలుసుకొని చెప్పాలన్నారు.. ఆళ్లగడ్డలో టీడీపీ నాయకులు గేట్ల వసూళ్ల కోసం కొట్టుకున్నారని రౌడీ మూకలాగా తయారై ఎమ్మెల్యే పేరు చెప్పి వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే అఖిల ప్రియకు ఈ విషయంలో సంబంధం లేకపోతే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గేట్లు ఎంత వసూలు చేస్తున్నారో బోర్డులు కూడా లేవ న్నారు. ఇష్టం వచ్చినట్లుగా గేట్లు వసూలు చేస్తు న్నారని ఆయన ఆరోపించారు. గేట్ల విషయంలో డిఎస్పి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. గేట్ల వసూళ్లపై ఒక పద్ధతి తీసుకొని వసులు చేయాలని లేకపోతే శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉంద న్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై ఎమ్మెల్యే అఖిలప్రియ చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి నాయకులు అంబటి మహేశ్వరరెడ్డి, నాగిరెడ్డిపల్లె శంకర్ రెడ్డి, సర్పాయి పల్లె రాజా, గుబగుండం మల్లికార్జునలు పాల్గొన్నారు.

డమ్మీ ఎంపీనీ కాదు : ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : డమ్మీని కాదు, ప్రజల నుంచి నేరుగా ఎన్నుకోబడ్డ పార్లమెంట్ సభ్యురాలును అని, చెల్లని ఎంపీనీ కాదు, చల్లని ఎంపీనీ అని నంద్యాల పార్లమెంట్ సభ్యు రాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేఖరులతో మాట్లా డుతూ వైసీపీ వాళ్ళు, వాళ్ల మీడియా తనపై అర్థ రహిత కథనాలు రాయడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందిం చారు. వైసీపీ వాళ్ల పేపర్ సర్క్యులేషన్ లేనట్లుందని, అందుకే అవాస్థవాసలు తనపై ప్రచురించారని, దేనికి చెల్లని ఎంపీనీ అని ఆమె నిలధీశారు. 24 గంటలు తన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజల కోసం పని చేసేందుకు ఎవరి అనుమతి అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. తిరుపతి వైసీపీ ఎంపీ తమ ప్రభుత్వంపై బురద చల్లాలని రోడ్లపై కూర్చుంటున్నారని, అదేదో తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడి ముందు పొర్లు దండాలు పెడితే పుణ్యమైనా వస్తుందన్నారు. తమపై వైసీపీ చిల్లర రాజకీయం చేయొద్దని, తమ వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డా, తప్పులున్నా ప్రశ్నించడని, అవాస్థవాలు ప్రచారం చేస్తే వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్చి వస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు.

కొండంత గుల్ల

- కనుమరుగైన పచ్చదనం
- అక్రమ గ్రావెల్ తవ్వకాలతో భారీ గుంతలు
- పశువులు, జీవాల గడ్డికి కూడా కష్టాలే
- పవర్ గ్రిడ్ స్టేషన్ నిర్మాణంతో ఏర్పడుతున్న కష్టాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: పర్యావరణానికి నష్టం కలిగించకుండా అభివృద్ధి పనులు జరిగి ప్రజల జీవనం ప్రమాణం పెరుగుతాదంటే ఎవరు కాదనలేరు. పచ్చని కొండలను కనుమరుగు చేస్తూ ప్రకృతి విధ్వంసమే లక్ష్యంగా సాగుతూ ప్రజల జీవనోపాధిపై దెబ్బ తీస్తుందంటే ఎవరు హర్షిం చరు. అడ్డు అదుపు లేకుండా అక్రమ గ్రావెల్ తవ్వ కాలతో ఉన్న ప్రకృతి పచ్చదనాన్ని, చిట్టడవులను తొలగిస్తూ అటు వన్య ప్రాణులను, ఇటు మానవాళికి ముప్పు తలపెడుతూ పర్యావ రణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. పర్యా వరణానికి విఘాతం కలగకుండా మానవాళి సుఖంగా ఉండాలంటే భూమి విస్తీర్ణంలో 33శాతం పచ్చదనం ఉండాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోషిస్తుంటే ఉన్న కొద్దిపాటి చిట్టడుగులను తొలగిస్తూ అక్రమార్కులు తమ పాత్రను పోషిస్తున్నారు. అభివృద్ధి అంటూ ప్రకృతిని నాశనం చేస్తూ వినాశనం వైపు అడు గులు వేస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారులు కూడ అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామ సమీపంలో నందిపాడు పరిధిలోని పవర్ గ్రిడ్ ఎదురుగా,ఎస్ చెన్నంపల్లి పరిధిలో కొందరు అక్రమార్కులు ఇష్టానుసారంగా కొండపై అక్రమంగా గ్రావెల్ తవ్వ కాలు పనులు చేపట్ట డంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. అక్కడ ఉన్న చిట్ట అడవులను (చెట్లు ముళ్ల పొదల్లు) తొలగించి ఇష్టాను సారంగా అక్రమ తవ్వ కాలు చేశారు. గ్రావెల్ తరలింపుతో అక్కడ ఏర్పడిన భారీ గుంతలు కుంటలు, చెరువులను తలపిస్తున్నాయి. సమీపంలో మండలంలోని అతిపెద్ద చెరువు అయినా తిమ్మనాయుని పేట చెరువు ఉండడంతో జింకలు, నెమళ్లు తదితర వన్యప్రాణులు పెద్ద సంఖ్యలో ఉండేవి. పవర్ గ్రిడ్ రాకతో వన్యప్రాణులు కనుమరుగయ్యాయి. పవర్ గ్రిడ్ లోకి గ్రావెల్ తరలింపు కోసం నిత్యం పెద్ద యంత్రాల ద్వారా తవ్వకాలు జరుపుతూ టిప్పర్లు ఇతర వాహనాల శబ్దాలతో వన్యప్రాణులు కనబడడం లేదు. ప్రశాంతంగా ఉండాల్సిన కొండ అశాంతిగా మారడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునుముందు నందిపాడు, తిమ్మనాయుని పేట గ్రామాలలో జీవాలు పశుపోషణ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి కూడా కష్టాలు వదిలేలా లేవు. భారీ గుంతల దారుణంగా గడ్డి పోచ కూడా మొలవదని దీంతో పశువులు, జీవాలకు గడ్డి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. పచ్చదనంతో పశుపక్షులు, వన్యప్రాణులు నిలయంగా ఉండే కొండ నేడు కళాహీనంగా మారుతున్నది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, ఏప్రిల్ 2025

కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర – కర్నూలు: రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ హాస్పిటల్లోనూ మెడికల్ కాలేజీల్లోనూ పని చేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ కార్మికులకు కనీస వేతనం రూ.21 మేలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా బకాయిపడిన కాంట్రాక్టర్ బిల్లులను చెల్లించి కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప కోరారు. శనివారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఏజెన్సీల కార్మికులను అప్పజెప్పాలని ప్రధాన డిమాండ్లతో కూడినటువంటి వినతిపత్రాన్ని రాష్ట్ర క్యాన్సర్ హాస్పిటల్ ప్రారం భోత్సవానికి వచ్చిన సందర్భంగా. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప ,ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, రాము, బతుకమ్మ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ మునెప్ప మాట్లాడుతూ గత సంవత్సరం మే నెలకే పూర్తయిన ఏజెన్సీలు ఇప్పటికీ పాత వేతనాలతో పనిచేస్తున్నారని దీనివలన వేల రూపాయలు కార్మికులు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కార్మికులను ఏజెన్సీలకు అప్పగించి కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయని కాంట్రాక్ట్ ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారికి కాంటాక్ట్ రాకుండా జాగ్రత్త పడాలని వారు సూచించారు. కార్మికులకు వారాంతపు సెలవులు, ఆర్జిత సెలవులు, జాతీయ పండుగ సెలవులు మహిళలకు ప్రసూతి సెలవులు అమలు చేయాలని వారు మంత్రిని కోరారు. కొత్త టెండర్లు వచ్చిన కాంట్రాక్టర్లు పనిలో ఉన్న కార్మికుల్ని ఎవరిని తొలగించకుండా కొనసాగించేందుకు, ప్రతినెల కాంట్రాక్టర్లు కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మనగడ : మంత్రి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి టిజి భరత్ తెలిపారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల ఆవశ్యకత కీలకంగా మారిందని, అయితే అవి మానవ మనుగడకు, పర్యావరణానికి అంతే హాని చేకూర్చిస్తాయని, వాటిని పునరుత్పత్తి ద్వారా పునర్వినియోగం చేసుకుంటునే మానవ మునగడ సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టిజి భరత్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ అంశంపై కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో స్థానిక ఎన్జిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు మంత్రి టిజి భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు. ముందుగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్లో పారిశుధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ-వేస్టేజ్ పోస్టర్లను ఆవిష్కరించి, హాజరైన సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, ఈ-చెక్ గ్రీన్ వాక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆశోక్ నగర్ కేసి కెనాల్ వద్ద పాకెట్ పార్క్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల అమరావతిలో ఓ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, వాటి ద్వారా ఆదాయం సమకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవి వచ్చేంత వరకు రెడ్యూస్ రియూజ్ రిసైక్లింగ్ సెంటర్లకు ఈ వ్యర్థాలను ప్రజలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలు ప్రతిబింబించేలా విజన్-2047 ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి నెల మూడో శనివారం ఒక కొత్త నినాదం అమలులోకి తీసుకొని వస్తుందని, దాన్ని సమాజంలో అమలు పరచవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకో వడానికి, ఈ కొత్త జనరేషన్లో మనకు ఎదురైతున్న సమస్యలు ఈ వేస్ట్, కెమికల్స్, ప్లాస్టిక్, ఇవన్నీ ఎక్కువగా జనరేట్ అవుతున్నాయని, అయితే వీటన్నిటిని ఛాలెంజ్‌గా తీసుకొని వీటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషించి, ప్రతి నెల ఒక నినాదంతో పర్యావరణాన్ని పరిశుభ్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇంటిలోని తడి చెత్త పొడి చెత్తను కచ్చితంగా వేరుచేసి వచ్చిన పారిశుధ్య కార్మికులకు అందించినట్లయితే సాలిడ్ వేస్ట్ ప్రాసెస్ చేస్తారన్నారు. కమిషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనకు అనేక కార్యమాలకు శ్రీకారం చుట్టిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఒకటన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు గతంలో పని చేసినప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి నాంది పలికారని, తాజాగా ఇప్పుడు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. స్వర్ణాంధ్రకు సాధనకు మొదట రాష్ట్రం స్వచ్ఛతతో ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డిఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్‌కు గత ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించినా, విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదు అన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి 8 నెలలుగా బకాయి ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ బిల్లులను చెల్లించాలన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులు రాజు, రమేష్, సురేంద్ర, మహమ్మద్, మల్లేష్, నరేష్, శ్రీనివాసులు, ఖలీల్, రంగన్న పాల్గొన్నారు.

వైద్య కళాశాలలను అమ్మేయడం ఆపాలి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ హాస్పిటల్లో ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చాలని ఆలోచన విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కోరారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, సోమన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికీ వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించ డానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ గత ప్రభుత్వం కోరిక మేరకు 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగ సంస్థలో నడపడానికి అవకాశం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆదోని మెడికల్ కాలేజి పనులు ప్రారంభించి పూర్తి చేయాలనికోరారు. ప్రయత్నిస్తే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని అడ్డుకుంటామని అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కుటమి ప్రభుత్వం ఏకంగా పి-4 పద్ధతిలో ప్రైవేట్, పీపుల్, పబ్లిక్, పార్ట్‌నర్ అనే విధానంతో ఏకంగా మెడికల్ కళాశాలలన్నీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగించడం కోసం ప్రైవేట్ భాగస్వామ్యం చేస్తున్నారు. బడుగు బలహీనవర్గాల, మధ్యతరగతి విద్యార్థులకు తీరని శాపంగా మారుతోంది. డబ్బు ఉన్న వాడు లక్ష కోట్లు ఖర్చుపెట్టి లేదా అప్పులు చేసి మరి విద్యను అభ్యసిస్తారు. వైద్యునిగా స్థిరపడిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆధునిక భవనాలు, వైద్య యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి పెట్టుబడిగా పెట్టి వైద్య రంగాన్ని వ్యాపారంగా తయారు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 107, 108లను రద్దు వెంటనే రద్దుచేసి మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రైవేట్ భాగ్యసామ్యంలో నిర్వహించాలని ఆలోచన విరమించుకోవాలన్నారు.

పేడ రంగు సేవించి వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల పరిధిలోని ఎల్.కొట్టాల గ్రామానికి చెందిన వివాహిత (25) పేరు సుభాషినిపేడ రంగు సేవించి మృతి చెందింది. సుభాషిని, భర్త బీసీ పాయింట్ నిర్వాహకుడు. భర్త వెంకటేశ్వర్లు, వీరిద్దరికి ఇద్దరు కుమార్తెలు మన్యశ్రీ (10) విలక్షణ (7). సుభాషినితోపాటు ఇద్దరు పిల్లలకు పేడరంగు తాపించి, తాను సేవించింది.చ ుట్టుపక్కల వారు గమనించి సుభాషిణిని వారిద్దరి పిల్లలని వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రిలో సుభాషిని మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇద్దరు కుమార్తెలను మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వెల్దుర్తి మండలంలో పది రోజులు వ్యవధిలోనే పేడ రంగు సేవించి రెండు ప్రాణాలును కోల్పోయిన సంఘటన మండలంలో జరిగింది. మండల ప్రజలు పేడ రంగును బ్యాన్ చేయాలని మండల ప్రజలు చర్చించు కుంటున్న సంఘటన చోటు చేసుకుంది.

మే డేను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండల పరిధిలోని నేమకల్లు,తిమ్మాపురం గ్రామాలలోని హమాలీ నాయకుల సమావేశం నిర్వహించారు. శనివారం కార్మికుల సమస్యల పైన సమావేశంను ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజ నేయులు తాలూకా కార్యదర్శి రంగన్నలు ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, హక్కులకై పోరాటాలకు కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిస్తూ అదేవిధంగా 139వ మే డే వేడుకలను పండుగల జరుపుకోవాలన్నారు. కార్మికులు అనేక కష్టాలు పడుతున్న సమయంలో ప్రపంచవ్యాప్తంగా కార్మికులంతా ఏకమై శ్రమ దోపిడీ చేస్తున్నటువంటి బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర సంఘంలో పాల్గొన్నటువంటి కార్మిక సంఘం ఏఐటియుసి కార్మికులందరూ పండుగ వాతావరణాన్ని చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి 44 చట్టాలను 29 చట్టాలకు సవరిస్తూ తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని డిమాండ్ చేశారు. కనుక కార్మికులంతా ఐకమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఏఐటియుసి తాలూకా ఉపాధ్యక్షులు వెంకన్న రాముడు సిద్ధప్ప సంగయ్య రాముడు తిక్కన్న తదితరులు పాల్గొన్నారు

జేఈఈ మెయిన్స్‌లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: జేఈఈ మెయిన్ పేస్టు 2 ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి టి. మిథున్ సాయి 99.91 పర్సంటైల్తో 1464 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 253వ ర్యాంకు, కె.జీవన్ కుమార్ 99.85 పర్సంటైల్తో 2430 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 447వ ర్యాంకు, కె. చరణ్ కుమార్ 99.84 పర్సంటైల్తో 2605 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 488వ ర్యాంకు, ఎస్. శివ ధనుష్ 99.48 పర్సంటైల్తో 8180 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఖాజా ఫౌజాన్ అహ్మద్ 99.43 పర్సంటైల్తో 8930 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 1091వ ర్యాంకు, కె.సాయి శృతి99.43 పర్సంటైల్తో 8933 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎస్.సాయి మానస్ గౌడ్ 99.29 పర్సంటైల్లో 11030 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 2504వ ర్యాంకు, కె.సాయి భాస్కర్ 99.21 పర్సంటైల్ 12263 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎన్.హర్షిత 99.19 పర్సంటైల్తో 12470 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, ఎమ్. శాంతా జోన్స్ 99.10 పర్సంటైల్తో 13970 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 3284వ ర్యాంకు, డి. ధరణి 99.09 పర్సంటైల్తో 14139 అల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు క్యాటగిరి నందు 1845వ ర్యాంకు, ఎ. ఫణిశ్రీ సౌగంధ్ 98.81 పర్సంటైల్తో 18433 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, టి. రాహుల్ అపురూప్ 98.57 పర్సంటైల్ 22050 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, కె.తన్మయి రెడ్డి 98.49 పర్సంటైల్తో 23168 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు, జె.ప్రణీత్ రెడ్డి 98.38 పర్సంటైల్తో 24916 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులు వచ్చాయి.

స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: కర్నూలు జీజీహెచ్‌లో అత్యాధునిక స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, ప్రభుత్వ ఆస్పత్రిలో కోట్ల రూపాయలతో అందుబాటులోకి తెచ్చిన లీనియర్ ఆక్సినేటర్, సీటీ సిమ్యులేటర్‌లను, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డులనూ శనివారం ఉదయం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మంత్రి టీజీ భరత్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో కోట్ల రూపాయలతో ప్రజలకు ఉపయోగపడే విధంగా స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిని, లీనియర్ ఆక్సినేటర్, సీటీ సిమ్యులేటర్ లను, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డులనూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించామని అన్నారు. క్యాన్సర్ బాధితుల పాలిట సంజీవని స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అని, వెనకబడిన, కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలు క్యాన్సర్ వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కర్నూలుకు ఈ ఆస్పత్రిని కేటాయించిందని, 200 పడకల సామర్థ్యం గల ఈ ఆస్పత్రిని రూ.120 కోట్లతో కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో కట్టేందుకు 2019లో శంకుస్థాపన చేశారు.

రీసర్వేకు సహకరించండి

విశాలాంధ్ర – సి.బెళగల్: గ్రామంలో చేపడుతున్న భూ సర్వేకు ప్రతి ఒక్క రైతు రెవెన్యూ అధికారులకు సహకరించాలని మండల తహశీల్దార్ పురుషోత్తం అన్నారు. సోమవారం మండల పరిధిలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభ, అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మీ గ్రామంలో చేపడుతున్న భూముల రీ సర్వేకు ప్రతి ఒక్క రైతు రెవిన్యూ అధికారులకు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. బ్రాహ్మణదొడ్డి రెవెన్యూ పరిధిలో గ్రామాల రైతులకు భూములు ఉన్నాయని, ఆ గ్రామాల రైతులకు ఈ భూ సర్వేను నిర్వహించేటప్పుడు ప్రతి రైతుకు భూ రీ సర్వే చేస్తున్న విషయం తెలిపి రీసర్వ్ చేయడం జరుగుతుందన్నారు. రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ నాగభూషణం, ఆ గ్రామ వీఆర్వో మంజీరాతో పాటు ఆయా గ్రామాల వీఆర్వోలు రఫీ, రమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-నందవరం: నందవరం గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి జి.భాస్కర్ ఆకస్మికంగా పర్యటన చేశారు. జిల్లాలో ఎంపిక చేసిన పది చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించే పనిలో భాగంగా శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. షెడ్డును పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి, పారిశుద్ధ కార్మికులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. అలాగే షెడ్డు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ వేయించడం, గేటు పెట్టించడం, షెడ్డు లోపల చెట్లు నాటించడం, సేకరించిన చెత్తను ఎరువు తయారు చేసే విదంగా తగిన సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు డోర్ టు డోర్ ద్వారా సేకరించిన తడి, చెత్త పొడి చెత్తను ఇంటి దగ్గరనే విభజించి, చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించాలని, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో సందీప్, ఏవో కృష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శిలు పెద్దారెడ్డి, రామారావు పాల్గొన్నారు.

మద్యం సేవించి ఆటో నడపొద్దు

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని ఆటో డ్రైవర్లు మద్యం త్రాగి ఆటో నడపొద్దని హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్ నాయక్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల వద్ద లైసెన్సులు, ఇన్సూరెన్స్, ఆర్ సి తగిన ఆధారాలు ఉండాలని లేకపోతే చట్టపరంగా కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు. అతివేగం, ఓవర్ టేకింగ్, రేష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. వాటిని నివారించడానికి ఆటో డ్రైవర్లు ఏకాగ్రతతో ఆటోలను నడపాలని అన్నారు. ఆటో డ్రైవర్లు ఖాజామున్దీన్, సాయిభేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పత్తికొండ: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఫైర్ ఆఫీసర్ దినకర్ బాబు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ సిలిండర్ లీకై ప్రమాదం సంభవించినప్పుడు ఎలా నివారించాలో పద్ధతులు సూచించారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేఖంగా నిరసన

విశాలాంధ్ర – కర్నూలు: కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ముస్లిమ్లకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మద్దికెరలో సీపీఐ, ముస్లిమ్ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. శనివారం పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో డాక్టర్ వలి సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.నబీరసూల్ మాట్లాడుతూ నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని కార్పొరేట్‌లకు తాకట్టు పెట్టి ఇప్పుడు ముస్లింల ఆస్తుల మీద కన్నుబడిందన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టదానికే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎం నాగరాజు, జిల్లా సమితి సభ్యులు ఎం.కారన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వి.కోదండ, నాగిరెడ్డి, సత్తార్ వలి, పెరవలి నబీరసూల్ బొజ్జన్న రహిమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలలో స్వాగత, వీడుకోలు కార్యక్రమం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: వెంకాయపల్లి నందు ఉన్న జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో స్వాగత, వీడ్కో కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శ్రీనివాసరావు విచ్చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల యొక్క నైతిక విలువలు, క్రమశిక్షణ, సాంప్రదాయ పద్ధతులను కొనసాగిం చాలంటే స్వాగతం, వీడ్కోల కార్యక్రమం ఎంతో అవసరమని తెలియజేశారు. స్వాగత కార్యక్రమంలో కొత్తగా వచ్చిన విద్యార్థులు వారి సీనియర్స్ ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని తెలిపారు, కళాశాలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో ఉన్న సాంస్కృతిక ప్రతిభను బయట పెట్టడానికి ఇదొక వేదిక లాంటిది, విద్యార్థుల సాంస్కృతి ప్రతిభ ఆట, పాట, మిమిక్రీ, డైలాగ్ టెల్లింగ్, పియానో ప్లేయింగ్ ఇలాంటివన్నీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తూ చదువులో పురోగతిని సాధించడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ గారు భవిష్య త్తులో మీరు సాధించవలసింది ఎంతో ఉందని ఆకాశమే హద్దుగా మీ లక్ష్యాన్ని సంధించాలని తెలిపారు.

గోదాముల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఆలూరు: ఆలూరు మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదాముల్లో అకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ భరత్, నిత్యవసర వస్తువులకు సంబంధించి రికార్డులు ఆయన పరిశీలించారు. నిత్యవసర ధరలు పెరుగుతుండడంతో వీటిని నియంత్రంచెందుకు ప్రభుత్వము కొన్ని వస్తువులను రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించింది. నిత్యవసర వస్తువులను ఇచ్చేటప్పుడు తూకంలో తేడాలు వస్తే అలాంటి రేషన్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి రావలసినటువంటి బియ్యము, కందిపప్పు, పంచదార, రాగులు, మంచినూనె, ఎన్ని వచ్చాయని ఎన్ని రావాల్సి ఉన్నాయి పౌరసరఫరాల శాఖ ఆర్ఐ శివన్న ను అడుగుతూ డీలర్లు సరైన సమయంలో తీసుకుపోతున్నారా లేదా ఎందుకు లేట్ తీసుకుపోతున్నారు అని అడగగా కొంతమంది డీలర్లు వాళ్లకు షాప్ లేకపోవడం వల్ల లేటుగా తీసుకుపోతున్నారని చెప్పుకొచ్చారు. షాపులు ఉన్నవారికి మాత్రమే పంపండి, అలాగే షాప్ పేర్లుతో బోర్డులు ఏర్పాటు చేయమని అని చెప్పండి. లేకుంటే అలాంటి డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలన్నిటిని పరిష్కరించి వచ్చేనెల నుంచి సరుకులను ప్రజలకు అందిబోతున్నామని ఆయన చెప్పురు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహశీల్దార్ విజయ్, ఆర్ఐ బసవన్న గౌడ్, వీఆర్వో మహేంద్ర, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఘన విజయం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: జెఈఈ మెయిన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు అనితర సాధ్యమైన ప్రతిభను ప్రదర్శించారని శ్రీ చైతన్య కళాశాకల ఎజిఎం మురళీకృష్ణ డీన్స్ సరళ బాలాజీ మరియు కల్యాన్ బాబు తెలిపారు. ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరీలలో తమ విద్యార్థులు బి.వంశీ కృష్ణ 137వ ర్యాంకు, జి.తేజ 177వ ర్యాంకు, జి.గిరీశ్ కుమార్ 1072వ ర్యాంకు, కె.వినయ్ కుమార్ 1306వ ర్యాంకు, టి.సాయి ప్రనజ 1496వ ర్యాంకు, ఆర్. ఉపేంద్ర రెడ్డి 2236వ ర్యాంకు, పి.వెంకట విశాల్ 4310వ ర్యాంకు, కె.మోక్షిత్సాయి 5900వ ర్యాంకు, పి.అభిషేక్ నాయక్ 6705వ ర్యాంకు, సి.నావినేశ్ నాథ్ 6726వ ర్యాంకు వంటి ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని వారు తెలియజేశారు. తమ విద్యార్థులు 198 మంది జేఈఈ అడ్వాన్స్డ్ అర్హత సాధించారని, గత ఏడాదికి, ఈ ఏడాదికి ఫలితాలు మెరుగుపడినట్లు ఎజిఎం తెలిపారు.

సమస్యలు పరిష్కరించిన అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర – కోడుమూరు: పట్టణ 20వ వార్డులోని షణ్ముఖరెడ్డి నగర్ కాలనీలో పేరుకుపోయిన మురికినీటి కాలువల సమస్యను పరిష్కరించిన పంచాయితీ ఈవో అజయ్ భాస్కర్, పారిశుద్ధ సిబ్బందికి సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, కాలనీ ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు. శనివారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన మా కాలనీలోని మురికి కాలువల దుస్థితి చూడండయ్యా అంటూ వచ్చిన వార్తపై స్పందించిన గ్రామపంచాయతీ సర్పంచ్ బి.భాగ్యరత్న, అధికారులు వెంటనే కాలనీలోని డ్రైనేజీలను శుభ్రంచేయించి, ఆ ప్రాంతంలోని దారిలో పెరిగిన ముళ్లకంపచెట్ల పొదలను జెసిబితో తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణ మాట్లాడుతూ కాలనీలోని మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి, ముళ్ళపొదలను తీసివేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ బి.భాగ్యరత్న, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందికి కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో ఆ దారి నుంచి నర్సప్పబావి సమీపంలోని కాలనీ ప్రజలు నడిచి వెళ్లే రోడ్డు అంతా బురదమయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాలనీ వాసులకు దారి సమస్య లేకుండా ఉండేందుకు తక్షణమే ఆ దారిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి రోడ్డు సౌకర్యం కల్పించాలని స్థానికులతో కలిసి ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చాకలి లక్ష్మీదేవి, కోటకొండ మద్దిలేటి, బుజ్జమ్మ, వనజమ్మ, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో రాణించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రైతులు వ్యవసాయ రంగంలో రాణించాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు అన్నారు. శనివారం టిటిడి కళ్యాణ మండపంలో ప్రభుత్వం నుండి మంజూరైన రాయితీ వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రాణించేందుకు కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందన్నారు. నియోజకవర్గంలో రాయితీ వ్యవసాయ పనిముట్లు పిచికారి యంత్రాలు, ట్రాక్టర్ పనిముట్లు అయిన రోటా వేటర్లు, విత్తన గొర్రులు, మడకలు లబ్ధి పొందడం జరిగిందన్నారు.

అందరి ఆశీర్వాదంతోనే ఎంపీగా గెలుపొందా

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : అన్ని కుల మతాల వారు ఆశీర్వదించడంతోనే తాను ఎంపీగా గెలుపొందానని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఎవాంజెలికల్ సపోర్టింగ్ టీం, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నగరంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నానని, జిల్లా ప్రజల సహకారం, ఆశీర్వాదం ఎల్లప్పుడు తనపై ఉండాలని కోరారు. నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, ఎవాం జెలికల్ సపోర్టింగ్ కమిటీ ఛైర్మన్ సజీవ రాజు, కన్వీనర్ సుధీర్, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, వివిధ చర్చీల పాస్టర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నీట్ యూజీ పరీక్ష నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మే 4వ తేదిన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టేక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలల గదులను పరిశీలించారు. డీఈవో జనార్దన్ రెడ్డి, నీట్ అబ్జర్వర్ సత్యనారాయణ, ఆర్డీవో విశ్వనాథ్ తదితరులు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని గదులను పరిశీలిస్తూ మే నాలుగో తేదీన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) యూజీ పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. జిల్లాలో దాదాపు 1,170 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి కళాశాలలో డెస్కులు శుభ్రంగా ఉండడంతో పాటు ఒక్కో విద్యార్థికి ఒక్కో డెస్క్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్‌తో పాటు, ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కూల్ వాటర్ ను తప్పనిసరిగా ఉంచాలన్నారు. బాలికలకు, బాలురకు వేరు వేరుగా టాయిలెట్లు ఉండాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగ అభ్యర్థులకు అనువైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో గోడ గడియారాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు త్వరగా హాజరయ్యే విద్యార్థులకు బిస్కెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి

నేలరాలిన వరి గింజలు

విశాలాంధ్ర-హెూళగుంద: మండలంలోని గజ్జిహళ్లి, హెూళగుంద, వంద వాగలి, కడ్లేమాగి తదితర ప్రాంతాల్లో వీచిన ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి వరి గింజలు నేలకు రాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన పంట కోతదశలో ఉన్నాయని, అకాల వర్షం కురవడంతో వరి గింజలు నేల రాయని దీనివల్ల పెట్టిన పెట్టుబడి రాక ఆర్థిక భారం మోయక తప్పదని రైతులు వాపోయారు. ఆర్ఎన్ఆర్ వరి గింజలు క్వింటాల్ రూ.2100 నుండి రూ.1900 వరకు ధర పలుకుతుంది. గంగా కావేరి రూ.1800 నుండి రూ.1730 వరకు అమ్ముడు పోతున్నాయని రైతన్నలు శనివారం తెలిపారు. వరి గింజలకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న తరుణంలో అకాల వర్షం వచ్చి వరి గింజలు నేలపాడు కావడంతో తమ కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలని రైతన్నలు ఆవేదన చెందారు. ఏడు తుంగభద్ర డ్యామ్‌లో నీరు పుష్కలంగా ఉండడంతో రెండు గంటలకు నీరు లభ్యమయ్యాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి రాక ఏమి చేయాలో అర్థం కాకుండా ఉన్నదని రైతన్నలు దిగులుగా ఉన్నారు. వరిగడ్డి గత సంవత్సరం ఎకరా రూ.3 వేలు ధర పలకగా ఈ సంవత్సరం కేవలం రూ.500 పశువుల యజమానులు కొంటున్నారని, అయితే అసలు కొందరు అది ఇవ్వకుండా ఉచితంగా ఎత్తుకుపోతున్నారని ఆయకట్టు రైతులు తెలిపారు. వరి పంట పండించడానికి మూడు నెలల పాటు ఎంతో కష్టపడ్డామని పంటలు చేతికొచ్చే దశలో ఈదురుగాలులు, వడగండ్ల వర్షం కురవడంతో పంట చేతికి అందకుండా పోయిందని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని మండల రైతు సంఘం నాయకులు సింధవాలం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

20న జీ తెలుగులో కామెడీ ఎంటర్‌టైనర్ మజాకా

విశాలాంధ్ర - కర్నూలు: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందిస్తోందన్నారు. ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుందన్నారు. తండ్రీకొడుకులు ఎవరికి వారు పెళ్లి చేసుకోవాలన్న సరదా సన్నివేశాలు, వారి జీవితాల్లోకి ప్రవేశించిన మీరా (రీతూ వర్మ), యశోద (అన్షు సాగర్) పాత్రలు, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందేనని అన్నారు. మజాకా కామెడీ ఎంటర్‌టైనర్‌గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు.

పిల్లలకు మంచి భవిష్యత్తు లబిస్తుంది

విశాలాంధ్ర - చాగలమర్రి: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు లభిస్తుందని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఓబులేసు తెలిపారు.చాగలమర్రి పట్టణం లోని శివాలయం వీధిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్‌లతో కలసి ఆయన శనివారం సందర్శిచారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ విద్యార్థును ప్రభుత పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం చాలా ముఖ్యం అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఎంఈఓ అనురాధ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా విడుదల

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సంచాలకులు పాఠశాల విద్యా శాఖ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ కర్నూలు జిల్లా పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ మండల పరిషత్ మున్సిపాలిటీలు అండ్ మున్సిపల్ కార్పొరేషన్ల మేనేజ్మెంట్ నందు పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సీనియార్టీ జాబితా ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ ఆధారంగా, అభ్యంతరాలు సరిచేసిన అనంతరం రూపొందించిన తాత్కాలిక జాబితాను కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సామేల్ పాల్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యా యులు అందరూ తమ సీనియార్టీ జాబితాను వెబ్సైట్లో పొందపరచినట్లు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర -కర్నూలు : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, కర్నూలు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మలా నగర్, కర్నూలు అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అనురాథ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ శిశువు జీవితంలోని మొదటి వెయ్యి రోజుల పౌష్టికాహారం ప్రాముఖ్యతను మరియు పోషణ్ ట్రాకర్ ఉపయోగాన్ని తెలియజేశారు.క్షేత్ర ప్రచార సహాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 2025 ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్‌ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకు వేయడం అని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన, గర్భవతులకు సీమంతాలు, పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది. అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: వైసీపీలో బీసీలను అంత ఐక్యంగా చేసి పార్టీ బలోపేతానికి చేసే విధంగా ముందుంటానని శ్రీశైలం నియోజకవర్గం వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు వరకవి నాగరాజు తెలిపారు శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం తాడేపల్లిలో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పార్టీలో జరిగిన బీసీ విభాగం సమావేశానికి హాజరవ్వడం జరిగిందని వివరించారు. వరకవి నాగరాజు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి, శ్రీశైలం నియోజక వర్గం పార్టీ సమునాయనకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో వైసిపి పార్టీలో బీసీలకు పెద్దపీట వేసి బీసీ సెల్ అధ్యక్షునిగా అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సమావే శానికి వైసిపి ముఖ్య నేతలైన సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవుల అధ్యక్షతనంలో జరిగిన పలు కీలక అంశాలను చర్చించడం జరిగిందని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గం బీసీలను అందరిని ఐక్యంగా చేసి రాజకీయంగా ఆర్థికంగా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా ముందు ఉంటామని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పార్టీలో బీసీ సెల్ విభాగం నుంచి కార్యక్రమానికి హాజరు కావడంతో వైసిపి పార్టీ ముఖ్య నేతలకు కొరకవి నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని బీసీల అభ్యున్నతికి పాటు పడే విధంగా కృషి చేస్తానని కొనియాడారు.

పక్వాడా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలోని సిడిపిఓ కార్యాలయం నందు అంగన్వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో శనివారం పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరు కావడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, చిన్న పిల్లలకు అంగన్వాడీ సెంటర్ల ద్వారా పోషకాహారం సమృద్ధిగా అందించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, ఇంటి వద్ద తల్లులు పిల్లలకు మంచి పౌష్టికమైన ఆహారం అందించినప్పుడే పిల్లలు గట్టితరగా ఉంటారన్నారు. సిడిపిఓ కార్యాలయంలో పాత బడడంతో వాటిని తొలగించి నూతన భవనాలకు ఎస్టిమేషన్ వేయించి కలెక్టర్ కు పంపాలని పంచాయతీరాజ్ డిఈకి ఆదేశించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే దంపతులు ఘనంగా శ్రీమంతం చేసి ఆశీర్వదించడం జరిగింది. సిడిపిఓ కోటేశ్వరమ్మ, పిఆర్ డిఈ దనిబాబు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ అంజలీదేవి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శర్మ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సంపదను సృష్టిస్తుంది

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే.. కూటమి ప్రభుత్వం చెత్త నుంచి సంపదను సృష్టించి రాష్ట్రాన్ని ఆదాయం తీసుకోవస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో ఎమ్మెల్యే ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గారి పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ వైపు ముందుకు పోతుందన్నారు. తడి, పొడి చెత్త కాకుండా మీ ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ చెత్తను సేకరించి మళ్ళీ దాన్ని ఉపయోగించుకునేలా పునరుద్ధరణ చేసి కొత్త ఉత్పత్తిని తయారు చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు కూడా రోడ్డుపై చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందచేసి పరిశుభ్రతకు సహకరించగలరని కోరారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ఎంపీ బైరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నంద్యాల: నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం తాటిపాడు గ్రామానికి చెందిన వంగాల అజయ్ రెడ్డి ఇడబ్ల్యూఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు దక్కించుకోవడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చదువుకుంటున్న నంద్యాల జిల్లాకు చెందిన వంగాల అజయ్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణమని, అజయ్ రెడ్డి భవిష్యత్తులో మరింత గొప్పగా చదువులో రాణించి జిల్లా పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షిం చారు. కర్నూలు చిన్నటేకూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఐఐటీ మెడికల్ అకాడమీ జెఈఈ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా డిసిఓ డాక్టర్ ఐ.శ్రీదేవి, కళాశాల డైరెక్టర్ జి.ఉమా మహేశ్వరప్ప, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కోట పెంచిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్పోర్ట్స్ కోట మూడు శాతం అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా ఆక్విటిక్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహచారి, ప్రధాన కార్యదర్శి రాము యాదవ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయమని వారన్నారు విద్యార్థి విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు ఎందరో ముందుకు వచ్చి వివిధ క్రీడల్లో పాల్గొనడానికి ఉత్సాహంగా ఉంటారని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడానికి విద్యార్థినీ విద్యార్థులు ఎంతోమంది తోడు పాటు ఉంటుందన్నారు. మానసికంగా ఉల్లాసంగా క్రీడలు పాల్గొనడం వల్ల వారికి ఉత్సాహం కలిగించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అక్వేటిక్స్ అసోసియేషన్ మెంబర్స్ అజరత్తయ్య, రామకృష్ణ, దస్తగిరి, శివరాజ్, రాఘవేంద్ర, రవి, వెంకటేశ్వర్లు, కాశీం పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -గూడూరు: గూడూరు పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని మున్సిపల్, రెవిన్యూ అధికారులు నిర్వహించారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా గూడూరు పట్టణంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయరెడ్డి, కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి స్వచ్ఛతపై అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల పరిసరాలతో పాటు కాలనీలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల శుభ్రత అంతే ముఖ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయలక్ష్మి, ఏఈ కృపాకర్, మండల ఈఓఆర్డి మధులత, రెవిన్యూ కార్యాల సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి, వీఆర్వోలు జయరాముడు, ఖాజా, షాకీర్ ఉన్నారు.

ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - నందవరం: స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తహశీల్దార్ కె.శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఈరన్న గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, టిడిపి యువ నాయకులు బడే సాబ్ వలిలు అన్నారు. ముగతి, నందవరం, మాచాపురం గ్రామాల్లో స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఇంటి దగ్గర పెడితే, పంచాయతీ వాళ్ళు వచ్చి వాటిని ఒకచోటి చేర్చి నుండి చెత్త సంపద సృష్టి కేంద్రాలకు తరలించి వాటి నుండి బయో ఉత్పత్తులు తయారు చేస్తురన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటిదగ్గర, తమ పరిసరాలను, తమ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడపడితే తడి, పొడి చెత్తను వేరు వేరుగా ఉంచితే పంచాయతీ సిబ్బంది వచ్చి ఆ చెత్తను తీసుకెళ్తారన్నారు. మాచాపురం గ్రామంలో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి తరగతులు మొదలు అవుతున్నాయని, విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భార్గవ్, మహమ్మద్, ఆశీర్వాదం, తేజ, సుభాష్, భాస్కర్, గగ్గయ్య, బొడ్డన్న, బాబు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద సృష్టించడమే స్వచ్ఛ ధీవస్ లక్ష్యం : ఈవో

విశాలాంధ్ర - శిరివెళ్ల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ దివస్ స్వచ్ఛంధ్ర కార్యక్రమం లో భాగంగా చెత్తాచెదారం ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ నిరుపయోగ పరికరాలను సేకరిస్తూ వాటి నుండి సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్వినీ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర అధ్యక్షతన ఈ చెక్ ఆశయంతో కార్యాలయ పరిశుభ్రత కార్యక్రమంపై శనివారం ర్యాలీ నిర్వహించి, అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ద్వామా పీడీ, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, తహశీల్దార్ పుష్పకుమారి, హౌసింగ్ ఏఈ బాష ఆర్డబ్ల్యూఎస్ ఏఇ త్రిలింగేశ్వరరెడ్డి, ఈఓపిఆర్‌డి శ్రీనివాసుల శర్మ, ఉపాధి హామీ మండల ఇంజనీర్ సుబ్బన్న ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఇల్లు ప్రతి కార్యాలయం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతకు నిలయంగా ఉండాలన్న లక్ష్యంతో నేటి శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ఈ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈఓ అశ్వని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో దుమ్ము ధూళి చెత్తాచెదారం మధ్య నిరుపయోగంగా ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ పరికరాలు కంప్యూటర్ సిపియు ప్రింటర్ ఇతర కేబుల్స్‌లను లెక్కించి ప్రత్యేక బాక్స్‌లో వేశారు. షాపులు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను పూర్తిగా సేకరించి వెస్టేజ్ బాక్స్‌లో వేసి ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వం వాటి నుండి ఉపయోగకరమైన విలువైన కేబుల్‌ను సేకరిస్తుందని అన్నారు.

గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నూటా యాభై ఏళ్ళ చరిత్ర కలిగిన కేసీ కెనాల్ ఆయకట్టు పరిరక్షణ కొరకు తక్షణమే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అనుబంధ సంస్థ గుండ్రేవుల సాధన, కేసీ కెనాల్ పరిరక్షణ సమితి ఆళ్ళగడ్డ నియోజకవర్గ కన్వీనర్ జాఫర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ శనివారం ఆళ్ళగడ్డ మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ డచ్ కంపెనీ వారు జల రవాణా కోసం ఏర్పాటు చేసుకున్న కే సి కెనాల్ (కర్నూలు కడప కాలువ) తదనంతరం బ్రిటిష్ ఇండియాలో సాగునీటి ప్రాజెక్టుగా మారిన విషయం తెలియచెస్తూ.. కేసి కెనాల్ కు తుంగభద్ర నదిపై సుంకేసుల వద్ద ఉన్న 1.2 టిఎంసీ ల సామర్థ్యంతో ఉన్న బ్యారేజ్ నుండి నీటి విడుదల జరుగు తోందన్నారు. కర్నూలు, కడప జిల్లాలో సుమారుగా రెండు లక్షల 75 వేల ఎకరాల ఆయకట్టుకు ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీరు, లక్షలాది మందికి సాగునీరు అందిస్తున్న కేసీ కెనాల్ కు 39.9 టిఎంసీల నీటి కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ప్రకృతిలో వచ్చిన మార్పుల వల్ల వర్ష దినాలు తగ్గడం, కుండపోతగ వర్షాలు పడుతుండటం వలన అధిక సామర్థ్యంతో రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. ఈ సంవత్సరం 80 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రం పాలు చేశారన్నారు. ఇదే సందర్భంలో 80 వేల ఎకరాల కేసీ కెనాల్ ఆయకట్టు పంటలు చివరి దశలో ఎండిపోయే పరిస్థితి వస్తే రైతులు అధికారుల, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీ కెనాల్ పరిరక్షణకు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో ప్రభుత్వం చేపట్టాల్సిన అవసరం ఉందనీ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి తక్షణమే కార్యాచరణ చేపట్టి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆళ్ళగడ్డ మండల డిప్యూటీ తహశీల్దారు బ్రహ్మయ్య కి వినతి పత్రాన్ని అందచేసారు. ఈ ధర్నాలో గుండ్రేవుల సాధన సమితి నాయకులు రంగేశ్వరరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పెద్ద లక్ష్మిరెడ్డి, బారెడ్డి నారాయణరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, సిద్ది సత్యం, వీరగంధం పూర్ణయ్య, బాలసుబ్బారెడ్డి, చిన్న వలి, జి.వెంకటసుబ్బారెడ్డి, చిన్న బోధనం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - హెూళగుంద: స్థానిక ఏడో వార్డులో గత 30 ఏళ్ళ క్రితం ఏర్పాటుచేసిన పైప్ లైన్లలో చెట్ల వేర్లు చేరుకొని సక్రమంగా నీరు సరఫరా కావడం లేదంటూ ప్రజలు శనివారం సర్పంచ్ చెలువాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడకు వినతి పత్రాన్ని ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కోకిల తోట అడ్డరోస్తా నుండి శాలి ఇండ్ల వరకు, నాయి బ్రాహ్మణ కాలనీలో నీళ్ల రాక నానా అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోయారు. మంచినీటి సరఫరాయి పైప్ లైన్లలో చెట్ల వేర్లు పెరగడం వల్ల కొళాయిలకు నీరు రావడం లేదు అని దీనితో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందారు. పాత పైప్ లైన్లను తొలగించి కొత్త పైప్ లైన్ వేస్తే మంచి నీరు సక్రమంగా అందుతాయని అన్నారు. గత నెల నుండి కాలనీలో నీ మంచి నీరు సరఫరా కావడం లేదు అని వాపోయారు. కార్యక్రమంలో కాలనీవాసులు జావిద్, చంద్రశేఖర్, సులేమాన్, ఫయాజ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ మాట్లాడుతూ పైప్లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అలాగే మంచి నీటి బోరును పరిశీలించామన్నారు.

స్వచ్ఛ భారత్‌లో విద్యుత్ అధికారులు

విశాలాంధ్ర - డోన్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో విద్యుత్ అధికారులు స్వచ్ఛభారత్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలోని ఆవరణను శుభ్రం చేశారు. పలువురు అధికారులు పాల్గొని విద్యుత్ శాఖ కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం నందు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ రావు మాట్లాడుతూ పరిసరాల శుభ్రం గా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన రాష్ట్రంగా తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర, ఏఈ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

విశాలాంధ్ర-అవుకు: మన పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ యమున అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ యమున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్, పంచాయతీ కార్యదర్శి విజయ కుమారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు.

ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తే మంచి లాభాలొస్తాయి

విశాలాంధ్ర-పాముల పాడు: తమలపాకు తోటలపై రైతులు ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకొంటే మంచి లాభాలు వస్తాయని ఆత్మకూరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి కె.చందన రైతులకు తెలిపారు. శనివారం ఆమె మండలంలోని ఇస్కాల గ్రామంలో తమలపాకు తోటని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపరీతమైన గాలి వాన వల్ల తమలపాకు తోట పంట నష్టం జరిగిందనీ మొక్కలు త్వరగా కోలుకోవడానికి 19-19-19 సాలిబుల్ ఫర్టిలైజర్‌ను లీటర్ నీటికి ఐదు గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలి. పడిపోయిన చెట్లను తీగలను తిరిగి నిలబెట్టి మట్టి ఎగదోలాలి, ఆకుమచ్చ, కుళ్ళు రోగం రాకుండా కార్బెండజిమ్ ఒక గ్రాము లీటన్నిటికి చొప్పున లేదా మాంకోజెబ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున మొక్క మొదల దగ్గర పోసుకోవాలి. పిచికారి చేసుకోవాలి, మిరప, కూరగాయ పంటలు అధిక వర్షాలకు గురైనప్పుడు ముందుగా పొలంలోంచి అధిక నీటిని పంపించి వేసి మొక్కలు వాలిపోకుండా వాటిని నిలబెట్టి తిరిగి మట్టిని ఎగదోయాలి, వాలిపోయిన మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాములు యూరియా చొప్పున వారానికి రెండుసార్లు పిచికారి చేయాలి.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కోడుమూరు: అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలుగా ఎలా సంభవిస్తాయి, వాటిని ఆర్పుటకు ఉపయోగించాల్సిన పరికరాలు ఏమిటి అనే వివిధ రకాల అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రం అధికారి మహబూబ్ దౌలత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక రామన్ హైస్కూల్, పద్మావతి మహిళా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి మహబూబ్ దౌలత్ మాట్లాడుతూ అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళనలో ఒకరిని ఒకరు తోచుకోకుండా మెట్ల మార్గం గుండా సురక్షిత ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. పాఠశాలలు,కళాశాలలో ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్పి వేసేందుకు సరిపడా నీటిని యాజమాన్యం ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ బి.సుదీప్, రామన్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది మల్లికార్జున, రఘురాముడు, శ్రీనివాసులు, సత్యం, దివాకర్ రెడ్డి, వీరాంజనేయులు, ఉమాబ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.